# ఆహా, ఏలాటి దినము!

## చదువుటకు నియమించినవి #29

VII. ప్రభువు పరిచర్యలో చివరి వారం. (కొనసాగింది).
- E. మంగళవారం: "ప్రశ్నల మహా దినం" (కొనసాగింది).
  - 2. అధికారమును గూర్చిన ప్రశ్న:
    - ఎ. ప్రశ్న, జవాబు (మత్తయి 21:23–27; మార్కు 11:27–33; లూకా 20:1–8).
    - బి. ప్రభువు జవాబులో: మూడు ఉపమానాలు.
      1. ఇద్దరు కుమారుల ఉపమానం (మత్తయి 21:28–32).
      2. దుష్టులైన కౌలుదారుల ఉపమానం (మత్తయి 21:33–46; మార్కు 12:1–12; లూకా 20:9–19).
      3. రాజ కుమారుని వివాహపు విందు ఉపమానం (మత్తయి 22:1–14).
  - 3. ప్రశ్నల వరుస (జోరు):
    - ఎ. పన్ను చెల్లించుటను గూర్చి పరిసయ్యులును హేరోదీయులును ప్రశ్నలడుగుట (మత్తయి 22:15–22; మార్కు 12:13–17; లూకా 20:20–26).

## పరిచయం

ఒక మనుష్యుడు అనుకున్నట్టు ఒక రోజు గడిస్తే అది గొప్పగా ఉంటుంది. ఉదయం నిద్రమేల్కొనగానే అతడు గొప్పగా ఫీలౌతాడు. అతని యజమానుడు తన పనిని మెచ్చుకొని జీతం పెంచాడు. తాను యింటికి తిరిగి వచ్చినప్పుడు తన పిల్లలు తనను కౌగిలించుకున్నారు. తన భార్య ఉల్లాసంతో అతనిని ఆహ్వానించి తాను కోరిన భోజనాలు చేసిపెట్టింది. ఒక స్నేహితుడు ఎదురు చూడకుండానే తాను యివ్వవలసిన డబ్బు యింటికి తెచ్చి యిచ్చాడు. రాత్రివేళ్ల తాను పడక మీదికి వెళ్లేటప్పుడు తాను నవ్వుకొంటూ, "ఆహా, ఏలాటి దినము!" అనుకొంటూ పండుకొంటాడు. తన పొరుగువాని రోజు అంత బాగా గడవలేదు: అతడు తల నొప్పితో లేచాడు, షేవింగ్ చేసికొనేటప్పుడు కోసుకున్నాడు. పనికి ఆలస్యంగా వెళ్లాడు. అతని యజమానుడు రోజంతా ఏదో ఒక తప్పుపడుతునే ఉన్నాడు. అతడు యింటికి చేరుకునే సరికి కోపంగానున్న భార్య, ఏడుస్తున్న పిల్లలు, తాను చెల్లించవలసిన అప్పులు స్వాగతం పలికాయి. చివరిగా పెంపుడు కుక్కే అతడిని కరిచింది. రాత్రికి దిండుపై తన తల వాల్చేటప్పుడు, ఒక మూల్గు మూల్గి "ఆహా, ఏలాటి దినము!"[1] అని పండుకున్నాడు.

ప్రభువైన యేసు జీవితంలో అసలు విరామంలేని,[2] కఠినమైన, బహు ముఖ్యమైన దినం గూర్చి పఠిస్తున్నాం: తన పరిచర్యలోని చివరివారంలోని మంగళవారం.[3] అది బోధించిన దినం,[4] ప్రశ్నల దినం, సంఘర్షణను ఎదుర్కొన్న దినం, తిరస్కరింపబడిన దినమైయుంది. ఆ దినం అంతంలో ఏదో కొంత సంతృప్తితో, "ఆహా, ఏలాటి దినము!" అని క్రీస్తు చెప్పి ఉండవచ్చు. మరోవైపు, కలవరపెట్టబడిన ఆయన శత్రువులు మూల్గులిడుతూ, "ఆహా, ఏలాటి దినము!" అని కూడా అనియుండవచ్చు.

మన గతపాఠం ఈ దినాన్ని ఎండిపోయిన అంజూరపు చెట్టుతో పరిచయం చేసింది. ఈ పాఠం ప్రారంభమైనప్పుడు, కడసారిగా జనులకు బోధించుతూ – ప్రభువు దేవాలయంలో ఉన్నారు (మత్తయి 21:23; మార్కు 11:27; లూకా 20:1) ఆ జనులు పస్కాపండుగ కొరకు కూడివచ్చినవారు. ఆయన ఆ దినాన బోధించిన సత్యాలపై ఈ పాఠం కేంద్రీకరిస్తుంది.[5]

## అధికారముపై పాఠం

## (మత్తయి 21:23-27; మార్కు 11:27-33; లూకా 20:1-8)

క్రీస్తు ప్రజలకు బోధించుతూ,[6] సువార్త ప్రకటించుతూ ఉండగా,[7] "ప్రధాన యాజకులును శాస్త్రులును పెద్దలతోకూడ ఆయన మీదికి" వచ్చారు (లూకా 20:1). "ప్రధాన యాజకులు," "శాస్త్రులు" పెద్దలతో కూడిందే సన్‌హెడ్రిన్ సభ. యేసు చావాలని ఆజ్ఞ జారీచేసిన యూదుల సభకు అది డెలిగేషన్ అయ్యుండాలి (యోహాను 11:47–53, 57).

**ప్రశ్న:**

"– నీవు ఏ అధికారమువలన ఈ కార్యములు చేయుచున్నావో, యీ అధికారము నీకెవడు ఇచ్చెనో మాతో చెప్పుమని ఆయననడిగిరి" (మత్తయి 21:23; మార్కు 11:27, 28; లూకా 20:2లను చూడు). "ఈ కార్యములు" అనేవాటిలో, ఆయన అధికార పూర్వకమైన రబ్బీకారు గనుక, ఆయన దేవాలయములో బోధించుటయు చేర్చబడి యుండువచ్చు. అంతకు ముందు రోజు ఆయన దేవాలయాన్ని శుద్ధీకరించడం, అంతకు ముందు రోజు అక్కడ వేయబడిన కేకలు కూడా వారి మనస్సులో ఉండియుండవచ్చు.[8]

ఆలాటి ప్రశ్నలు అడగడం అధికారుల హక్కులలో ఉన్నమాట వాస్తవమే: దేవాలయంలో జరిగే సమస్త కార్యాలు వారి అదుపులో జరుగుతాయి. మత సంబంధమైన చర్చలలో అధికారం స్థాపించబడవలసి యుంటుంది గనుక, వారు అడిగినది న్యాయసమ్మతమైన ప్రశ్నయే. విషాదమేమిటంటే, సత్యం తెలిసికోవాలనే ఉద్దేశంతో వారు ఆ ప్రశ్న నడుగలేదు సుమీ. ఏ విషయంలో వారికి ప్రత్యేకమైన అధికారముందో, ఆ విషయాలలో జోక్యం పుచ్చుకొన్న "అధికారంలేని, సొంతగా తన్ను తానే నియమించుకున్న వితండవాదియని జనులకు ఆయనను కనుపరచాలనేదే వారి ఉద్దేశం."[9]

క్రీస్తు అధికారం మనుష్యుల నుండి కాదు దేవుని నుండి అనుగ్రహింపబడిందే

(మత్తయి 17:5; 28:18; హెబ్రీ. 1:1, 2); అయినా ఆయనను ప్రశ్నించినవారు దాన్ని తెలిసికోవాలనే మనస్సు కలిగిన వారు కారు. తాను మెస్సీయానని రుజువు చేసికొనడానికి కాదనలేని అనేక రుజువులు మూడు సంవత్సరాలుగా ఆయన వారి ఎదుట ఉంచుతునే ఉన్నారు, ఆ రుజువులను వారెన్నడు పట్టించుకోలేదు. ఇకపైన ఆయన రుజువులు యివ్వబూనినా వారు ఒప్పింపబడే స్థితిలోలేరు. ప్రభువుకు ఈ సంగతి యావత్తు తెలుసు. గనుక ఆయన ప్రశ్నకు – ప్రశ్నతో జవాబు యివ్వాలని తీర్మానించుకొన్నట్టున్నారు. వారు దానికి యథార్థంగా బదులిస్తే, అదే వారి ప్రశ్నకు జవాబిస్తుంది.

**జవాబు**

"యేసు–నేనును మిమ్ము నొక మాట అడుగుదును; అది మీరు నాతో చెప్పినయెడల, నేనును ఏ అధికారమువలన ఈ కార్యములు చేయుచున్నానో అది మీతో చెప్పుదును. యోహాను ఇచ్చిన బాప్తిస్మము ఎక్కడనుండి కలిగినది? పరలోకము నుండి కలిగినదా, మనుష్యులనుండి కలిగినదా? అని వారినడిగెను" (మత్తయి 21:24, 25ఎ). యోహాను బాప్తిస్మము పరలోకమునుండి కలిగినదని వారు ఒప్పుకున్నట్టయితే, యోహాను దేవునిచే ఆజ్ఞాపింపబడినవాడని – అతని బోధ సత్యమని ఒప్పుకోవాలి. ఆ ఉపదేశంలో – "ఇదిగో, లోక పాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱె పిల్ల"; "... ఈయన దేవుని కుమారుడు" అనే సాక్ష్యము అతని బోధలో భాగమైయుంది (యోహాను 1:29, 34).[10] ఆలాగున వారు యోహాను అధికారాన్ని అంగీకరించితే, వారు క్రీస్తు యొక్క అధికారాన్ని సయితం అంగీకరించవలసి వస్తుంది.

క్రీస్తు యిచ్చిన జవాబు అధికారులకు రక్షణలేకుండ చేసింది. వారు త్వరగా సంప్రదింపులు జరిపారు.

> వారు – మనము పరలోకమునుండి కలిగినదని చెప్పినయెడల – ఆలాగైతే మీరెందుకతని నమ్మలేదని ఆయన మనలను అడుగును. మనుష్యులవలన కలిగినదని చెప్పినయెడల ప్రజలందరు మనలను రాళ్లతో కొట్టుదురు; ఏలయనగా యోహాను ప్రవక్త అని అందరును రూఢిగా నమ్ముచున్నారని తమలో తాము ఆలోచించుకొని ... (లూకా 20:5, 6).

వారు సందిగ్ధంలో పడ్డారు. యేసును గూర్చి యోహాను చెప్పింది రైటని వారు అంగీకరించి తీరాలి, లేదా తమవైపు త్రిప్పుకోవాలనుకుంటున్న జనసమూహాలకు వారు దూరస్థులైనా కావాలి. "ఏది సత్యమైన జవాబు?" అని వారు చర్చించలేదు. "ఏది తమకు అనుకూలమైన జవాబు?" అనేదే వారి అక్కర.

కలవరపెట్టబడినవారై, తిరిగి యేసు వద్దకు వచ్చి "మాకు తెలియదని" ఉత్తరమిచ్చిరి (మత్తయి 21:27బి). "జవాబు చెప్ప యిష్టపడము" అనేది వారు ఖచ్చితంగా చెప్పవలసి యుంటుంది. వారి బలం సత్యవర్తన కాదు. "అందుకాయన – ఏ అధికారమువలన ఈ కార్యములు నేను చేయుచున్నానో అదియు మీతో చెప్పను" (మత్తయి 21:27బి). యథార్థవంతులతో డీల్ చేసినట్టు యథార్థత లేనివారితో డీల్ చేయలేమని ఒక వ్యక్తి అన్నాడు.

## కుమారత్వముపై పాఠం

## (మత్తయి 21:28-32; మార్కు 12:1)

తాత్కాలికంగా తన విమర్శకుల నోరు మూయించిన తరువాత, [నాయకులకును జనులకును] "ఆయన ఉపమానరీతిగా బోధింప నారంభించెను" (మార్కు 12:1ఎ). యూదామత నాయకుల హృదయాలను బయటపెట్టడానిగాను మూడు ఉపమానాలు ఒకదాని వెంట ఒకటి చెప్పబడ్డాయి.[11] వారు ఆయన అధికారాన్ని ప్రశ్నించారు. దేవుని నిబంధన సంబంధమైన ప్రజలకు నాయకులుగాను ప్రతినిధులుగాను వారు ఎలా తమ అధికారాన్ని దుర్వినియోగం చేశారో ఆయన యిప్పుడు బయలుపరచబోతున్నారు.

మార్కు రచన వీటిని "ఉపమానాలని" పిలిచింది (మార్కు 12:1). అయితే ఉపమానాల రూపానికి సంబంధించిన ప్రమాణానికి అవి సరిపోవు. ఉదాహరణకు, రూలు ప్రకారం, ఉపమానాలు ఒక పాయింటును సూచిస్తాయి. అయితే ఈ కథలు ఎక్కువ అలంకార రూపంలో ఉన్నాయి. పలు సమాంతరాలను లాగవచ్చు, ప్రతి వర్ణన నుండి పలువర్తింపులు కూడా చేయవచ్చు.[12] అయితే, ప్రతి కథలోని ప్రతి వివరానికి "ఏదో అర్థమున్నట్టు" చూడకూడదు.

### ప్రశ్న

"మీకేమి తోచుచున్నది?" అంటూ క్రీస్తు ఆరంభించారు (మత్తయి 21:28ఎ). త్వరలో ఆయన వారిని ప్రశ్నించబోతున్నట్టు సూచించారు. గనుక వారు జాగ్రత్తగా ఆలకించాలి. ఆయన చెప్పిన కథ బహు సామాన్యమైనది.

> ఒక మనుష్యునికి ఇద్దరు కుమారులుండిరి. అతడు మొదటి వాని యొద్దకు వచ్చి – కుమారుడా, నేడు పోయి ద్రాక్షతోటలో పనిచేయుమని చెప్పగా వాడు – పోను అని ఉత్తరమిచ్చెను గాని పిమ్మట మనస్సు మార్చుకొని పోయెను. అతడు రెండవవాని యొద్దకు వచ్చి ఆ ప్రకారమే చెప్పగా వాడు – అయ్యా, పోయెదననెను గాని పోలేదు. ఈ యిద్దరిలో ఎవడు తండ్రి యిష్ట ప్రకారము చేసినవాడని వారినడిగెను (మత్తయి 21:28బి-30).[13]

"ఈ యిద్దరిలో ఎవడు తండ్రి యిష్టప్రకారము చేసినవాడు?" అని యేసు తన శత్రువుల[14] వైపు తిరిగి అడిగారు (మత్తయి 21:31ఎ).

### జవాబు

వారు విరామపు నిట్టూర్పు నిచ్చినట్టున్నారు. వారు జవాబు చెప్పగల ప్రశ్నలేదు. వారి జవాబుతో వారే తమ మీద నేరం మోపుకున్నట్టుగా – "మొదటివాడే" అని బదులిచ్చారు (మత్తయి 21:31బి).

ఆ ఉపమానంలో, "నేను పోను" అన్న పెద్ద కుమారుడు – తరువాత తన తండ్రికి లోబడినవాడై సామాన్య జనులను [ప్రత్యేకించి "సుంకరులు పాపులు" అని పరిసయ్యులు

సూచించిన గుంపును] సూచిస్తున్నాడు (మత్తయి 9:11). గత కాలంలో, ఆ "పాపులు" దేవుని మార్గంలో నడువ నిరాకరించారు; కాని వారు యోహాను యొక్కయు, ప్రభువు యొక్కయు బోధ విన్న తరువాత, వారు మారుమనస్సు పొందారు. మరోవైపు, "పోవుదునని," చెప్పిన రెండవ కుమారుడు – తన తండ్రికి లోబడలేదు.– దేవునితో తాము చేసికొన్న ఒప్పందాన్ని నెరవేర్చని మతనాయకులను యితడు చూచిస్తున్నాడు.

ఈ ఉపమానాన్ని ప్రభువు యిలా వర్తింపజేశారు:

> యేసు – సుంకరులును వేశ్యలును మీకంటె ముందుగా దేవుని రాజ్యములో ప్రవేశించుదురని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. [15] యోహాను నీతి మార్గమున మీ యొద్దకు వచ్చెను, మీరతని నమ్మలేదు. [16] అయితే సుంకరులును వేశ్యలును అతనిని నమ్మిరి; మీరు అది చూచియు అతనిని నమ్మునట్లు పశ్చాత్తాపపడక పోతిరి (మత్తయి 21:31సి, 32).

తన శత్రువుల స్థితిని ప్రభువు బయటపెట్టాలనే ప్రాథమిక ఉద్దేశంతో పాటు దీనినుండి చాలా ఆచరణ యోగ్యమైన పాఠాలను నేర్చుకోవచ్చు. ఉదాహరణకు, "మారు మనస్సు" అనే మాటకు అది అత్యుత్తమమైన ఉదాహరణైయుంది. "మారుమనస్సు"ను సూచించే గ్రీకు పదం "మనస్సు మార్పు"[17] అని తర్జుమాచేయవచ్చు. "పోను" అని బదులిచ్చిన (29, 32) పెద్దకుమారుడు "మనస్సు మార్చుకొని వెళ్లెను." జనులు మారుమనస్సు పొందినప్పుడు, పాపము విషయమై వారు తమ స్వభావాన్ని మార్చుకుంటారు. దేవునికి "లేదు" అని చెప్పడం మాని, ఆయన చిత్తం జరిగింప నారంభిస్తారు. ఇద్దరు కుమారుల ఉపమానం సాధారణమైనదైనా, గాఢమైన సత్యాన్ని అది ఉదహరిస్తుంది.

ఈ ఉపమానంలో యిమిడి యున్న అత్యంత ముఖ్యమైన పాఠం నిజమైన కుమారత్వం దేనితో కూడినదైయుంది అనేది కావచ్చు: ("అయ్యా, పోదును") అంటూ తండ్రికి ముఖస్తుతి చెల్లించితే చాలదు (మత్తయి 7:21; లూకా 6:46 చూడు). తన కోతకు పనివారిని దేవుడు యింకను పిలుస్తూనే ఉన్నాడు (మత్తయి 9:36 చూడు). ఇంటనుండి వెలుపలికి వచ్చి ద్రాక్షతోటలోనికి వెళ్లడానికి మారుమనస్సు అవసరమైతే, మారుమనస్సు పొందుదాం.

## ఉత్తరవాదత్వం పైన పాఠం

## (మత్తయి 21:33-46; మార్కు 12:1-12; లూకా 20:9-19)

తమకొరకు కూర్చుకొనడానికి, స్వకీయ మహిమకు మతనాయకులు తమ అధికారాన్ని ఎలా ఉపయోగించుకొంటున్నారో ప్రభువు మరొక ఉపమానంలో బయటపెట్టారు. ఆయనను చంపాలన్న పైచాచిక ఉద్దేశాలను కూడా ఈ ఉపమానం బయట పెడుతుంది.

### ప్రశ్న

"అంతట ఆయన ప్రజలతో ఈ ఉపమానము చెప్పసాగెను"[18] (లూకా 20:9ఎ): "ఇంటి యజమానుడొకడుండెను. అతడు ద్రాక్షతోట నాటించి, దాని చుట్టు కంచె వేయించి,

అందులో ద్రాక్ష తొట్టి తొలిపించి, గోపురము కట్టిం”చెను (మత్తయి 21:33ఎ). అది ఆనాటి సామాన్యమైన అలవాటు: “ద్రాక్షతోట చుట్టు” కంచె (లేక గోడ) తోటను రక్షిస్తుంది. రాళ్ళతో భిన్నమైన ఎత్తులలో టబ్‌ల వంటి మూతలతో తొట్టి తయారవుతుంది. ద్రాక్షపళ్ళను ఎత్తయిన మూతిలో వేసి తొక్కుతారు అప్పుడు రసం లోతుగా ఉన్న కన్నంలోకి జారుతుంది. దాన్నంతా బయటకు తీస్తారు. ద్రాక్ష తోట గోపురం వద్ద దానిని దొంగల పాలు కాకుండ రక్షించడానికి రక్షక భటుల నుంచుతారు. ఈ వివరాలలో “అంతరార్థమేమీ లేదు”; ఇవన్నీ కేవలం “ఉపమానంగానే మిగిలిపోతాయి.”[19]

అప్పుడు ద్రాక్షతోట యజమానుడు “కాపులకు దాని గుత్తకిచ్చి, దేశాంతరము పోయెను” (మత్తయి 21:33బి). దూరదేశంలో ఉండే భూస్వాములు తమ భూములను కౌలుకివ్వడం వింతకాదు. కౌలుదారులతో భూస్వామి పంట దిగుబడి విషయంలో కుదుర్చుకున్న ఒప్పందం ఉంది: కుదుర్చుకున్న కౌలు తనకు గాని తనవారికి గాని యివ్వవలసియుంటుంది (మార్కు 12:2). ఇందులో కౌలుదారులు ఆ దేశపు నాయకులు, దేవుని స్వాస్థమును వారు ఏమి చేశారో, ఎలా నడిపించారో వారు లెక్క చెప్పవలసినవారై యున్నారు. లూకా ప్రకారము, ఆ భూస్వామి దేశాంతరము పోయి “బహు కాలముండెను” (లూకా 20:9). నియమింపబడిన నాయకులు, దేవుని ద్రాక్షతోటయైన ఇశ్రాయేలు పట్ల,[20] అనేక శతాబ్దాలు బాధ్యులైయున్నారు.

“పండ్ల కాలము సమీపించినప్పుడు” (మత్తయి 21:34ఎ), యజమానుడు ...

> పంటకాలమందు ఆ కాపులనుండి ద్రాక్షతోట పండ్లలో తన భాగము తీసికొని వచ్చుటకు, కాపుల యొద్దకు అతడు ఒక దాసుని పంపగా, వారు వాని పట్టుకొని కొట్టి, వట్టిచేతులతో పంపివేసిరి. మరల అతడు మరియొక దాసుని వారి యొద్దకు పంపగా, వారు వాని తల గాయముచేసి,[21] అవమాన పరచిరి. అతడు మరియొకని పంపగా వానిని చంపిరి. అతడింక అనేకులను పంపగా, వారు కొందరిని కొట్టిరి, కొందరిని చంపిరి (మార్కు 12:2–5).

భూస్వామి యొక్క సేవకులకు జరిగిన క్రూరచర్యలు దేవుని ప్రవక్తల పట్ల జరిగిన హింసలను సూచిస్తున్నాయి. యూదుల దేశమువలన మరి ప్రత్యేకించి యూదామత నాయకులవలన వారు హింసింపబడ్డారు. (నెహెమ్యా 9:26; యిర్మీయా 7:25, 26; మత్తయి 23:34; అపొ. 7:52; హెబ్రీ. 11:36–38).

కలత చెందిన భూస్వామి, “నేనేమి చేతును?” అనే ఆలోచనలో పడ్డాడు (లూకా 20:13ఎ). “ఇంకను అతనికి ప్రియ కుమారుడు ఒకడుండెను” (మార్కు 12:6ఎ). గనుక వారు తన కుమారుని సన్మానించెదరనుకొని ... (మార్కు 12:6వ); తన కుమారుని గౌరవించరనేది జ్ఞానానికి మించినది. గనుక “తుదకు వారియొద్దకు అతనిని పంపెను” (మార్కు 12:6సి). “ప్రియ కుమారుడు” అనే పద ప్రయోగంలో, కథలోని తన పాత్రను మనం తేలికగా గుర్తింపవచ్చు; ఆ కుమారుడు తానే (మత్తయి 17:5; లూకా 3:22).

“అయినను ఆ కాపులు కుమారుని చూచి – ఇతడు వారసుడు, ఇతనిని చంపి ఇతని స్వాస్థ్యము తీసికొందము రండని తమలో తాము చెప్పుకొని”(రి) (మత్తయి 21:38). సాహసముతో కూడిన ఈ ఆలోచన మనకు బహు వింతగా తోస్తుంది; కాని, వారసునిచే

తనదని చెప్పుకొని "ఆస్తికి సొంతగాడు లేనట్టు ప్రకటించి ఎవడైనా స్వాధీనం చేసుకో వచ్చునని యూదుల చట్టం" అన్నట్టు కొందరు పండితులన్నారు.[22] కౌలుదార్లు ఆ భూమి తమదేనని తలంచునంతకాలం తమ స్వాధీనంలో ఉంచుకున్నారు. అలాగే వారు కేవలం దేవుని సేవకులమైయున్నామన్న సంగతిని యూదా మత నాయకులు మరచిపోయారు. ఆయన చిత్తాన్ని జరిగించడానికి ఉత్తరవు పొందినవారన్న సంగతి వారు ఆలోచించలేదు. ఇశ్రాయేలు దేశం తమ సొంత సొత్తు అన్నట్టు వారు భావించారు.

ఉపమానంలో, కౌలుదారులు హత్యచేసే వారి ఆలోచనలనే జరిగించారు: "ఆతని [కుమారుని] పట్టుకొని ద్రాక్షతోట వెలుపట పడవేసి చంపిరి" (మత్తయి 21:39). ఇంక కొద్ది దినములలోగా క్రీస్తు యెరూషలేము గవిని వెలుపల సిలువవేయబడబోతున్నారు (హెబ్రీ. 13:12 చూడు).

మరొక ప్రశ్న అడగడానికి ప్రభువు సిద్ధంగా ఉన్నారు. "కాబట్టి ఆ ద్రాక్షతోట యజమానుడు వచ్చినప్పుడు, ఆ కాపులనేమి చేయును" (మత్తయి 21:40) అని ఆయన తన శ్రోతలనడిగారు.

**జవాబు**

సులభంగా జవాబు చెప్పదగిన మరో ప్రశ్న ఇక్కడ ఉంది.[23] "అందుకు వారు – ఆ దుర్మార్గులను కఠినముగా సంహరించి, వాటివాటి కాలములయందు తనకు పండ్లను చెల్లించునట్టి ఇతర కాపులకు ఆ ద్రాక్షతోట గుత్తకిచ్చునని ఆయనతో చెప్పిరి" (మత్తయి 21:41).

వారి జవాబులో గుప్తమై ఉలికిపడేల చేసే సత్యాన్ని క్రీస్తు బయలుపరచారు: "కాబట్టి దేవుని రాజ్యము మీ యొద్దనుండి తొలిగింపబడి, దాని ఫలమిచ్చు[24] జనులకియ్యబడునని మీతో చెప్పుచున్నాను" (మత్తయి 21:43). "ఇతర కాపులు" అని 41వ వచనంలోను, "ఫలమిచ్చు జను"లని 43వ వచనంలోను చెప్పబడినవారిలో అన్యజనులు చేర్చబడి నట్టున్నారు. సువార్త సందేశాన్ని యూదులు నిరాకరించినప్పుడు, ప్రకటించిన దేవుని వర్తమానికులు అన్యజనులవైపు మళ్లారు (అపొ. 13:46; 18:6లను చూడు). క్రీస్తు ప్రభువు మాటలు తన శ్రోతలు పూర్తిగా గ్రహించినట్టులేరు. అయితే వారి దేశానికి దుఃఖకరమైన భవిష్యత్తు ఉంది అనే సంగతిని వారు గ్రహించారు. అందువలన "వారు విని – అట్లు కాకపోవును గాకనిరి" (లూకా 20:16బి).[25]

విషాదమేమిటంటే, దేవుని "కౌలుదారులు" [యూదా మత నాయకులు] ఆయన కుమారుని సంహరించ తీర్మానించుకున్నారు. ఇది జరుగుతుందనే రుజువుకొరకు మెస్సీయ ప్రవచనంగా బాగుగా తెలియబడిన 118వ కీర్తన నుండి కోట్ చేస్తు యిలా అన్నారు: "–ఇల్లు కట్టువారు నిషేధించిన రాయి మూలకు తలరాయి ఆయెను. ఇది ప్రభువువలననే కలిగెను. ఇది మన కన్నులకు ఆశ్చర్యము అను మాట లేఖనములలో ఎన్నడును చదువ లేదా"? (మత్తయి 21:42ఎ). రాజకీయమైన సైనిక నాయకుడుగా యూదా మత బోధకులు "మెస్సీయను" చిత్రించారు. యేసు వచ్చినప్పుడు, మెస్సీయను గూర్చి తలచిన రూపము ఆయనకు సరిపోలేదు గనుక, వారు ఆయనను నిరాకరించారు. (రాజ్యముగా) భవన

నిర్మాణమంతా నిలిచియుండే అసలైన మూలరాతినే తలకాయలులేని నిర్మాణకులు విసరి పడవేశారనేదే ఈ ఉదాహరణ.[26]

"మూలరాతిని" నిరాకరించే వారిగతి ఏమైయుంటుంది? ఏమైయుంటుందో ప్రభువు సూచించారు: "మరియు ఈ రాతి మీద పడువాడు తునకలైపోవును గాని అది ఎవని మీద పడునో వానిని నలిచేయు"ను (మత్తయి 21:44). "రాతికి వేసికొట్టిన కుండ ఏలా పగిలి పోతుందో, పడుతున్న బండక్రింద ఉన్నది ఎలా నలిగి పోతుంతో ఆలాగే యేసును మెస్సీయగా నిరాకరించేవారు నాశనమై పోతారు."[27]

ప్రభువు శిష్యులు అన్ని సార్లు ఆయన ఉపమానాలను గ్రహించలేదు (లూకా 8:9); కాని, ఈ సందర్భంలోనైతే, వర్తమానాన్ని వర్తింపజేసికొనడానికి ఆయన శత్రువులకు సయితం ఏ సమస్యలేకుండ పోయింది: "ప్రధాన యాజకులును పరిసయ్యులును ఆయన చెప్పిన ఉపమానములను విని, తమ్మును గూర్చియే చెప్పెనని గ్రహించి"(రి) (మత్తయి 21:45). వివరాలన్ని వారికి అర్థంకాకపోవచ్చు, కాని ఆ కథలు తమకొరకే చెప్పబడినవని అభినందనకంటెను హీనంగా ఉన్నాయని వారు చిన్నపోయారు. వారి ద్వేషము అధికమయ్యింది. "ఆ గడియలోనే ఆయనను బలత్కారముగా పట్టుకొన సమయము చూచిరి" (లూకా 20:19ఎ). ఏదియెలాగున్నా, మరోసారి ప్రజలకు భయపడినందున వారు వెనుకడుగు వేశారు. ఎందుకంటె, "జనులందరు[28] ఆయనను ప్రవక్తయని యెంచిరి" (మత్తయి 21:46).

## అభినందన, సిద్ధపాటు అనే వాటిమీద పాఠాలు (మత్తయి 22:1-14)

అప్పుడు ప్రభువు తన మూడవ ఉపమానాన్ని తెలిపారు: రాజకుమారుని పెండ్లి విందు ఉపమానం. కొన్ని వారాలకు ముందు క్రీస్తు గొప్ప విందును గూర్చి చెప్పిన ఉపమానం వంటిదే యిది (లూకా 14:16–24), కాని దానికీ దీనికీ మధ్య కొన్ని వ్యత్యాసాలు కన్పిస్తాయి. ముందటి ఉపమానమైతే రాజ్యములో భాగమై యుండడానికి దేవుడు యిచ్చిన ఆహ్వానాన్ని నిరాకరించడాన్ని బోధిస్తుంది.[29] ఈ ఉపమానం యొక్క ప్రాథమిక ఉద్దేశం యూదా మతాధికారుల దుష్టత్వాన్ని ఎత్తిచూపి, వారి కార్యముల యొక్క తీవ్రమైన ఫలితాలను సూచించడమైయుంది. ఈ ఉపమానం ఆసాధారణమైనది. దీనిలో రెండు భాగాలున్నాయి: మొదటి భాగము క్రీస్తు శత్రువులకు విరోధముగా సూచింపబడింది, రెండవదానిలో క్రీస్తు అనుచరులకు పాఠం చెప్పబడింది.

### అభినందనపై పాఠం

ఉపమానపు తొలి భాగంలో, "రాజు తన కుమారునికి పెండ్లివిందు ఏర్పాటు చేశాడు" (మత్తయి 22:2). రాజు దేవునికిని, కుమారుడు ప్రభువైన యేసుకును సూచనగా ఉన్నారు. వివాహపు విందు మెస్సీయ రాజ్యములోని సమృద్ధియైన దీవెనలను సూచిస్తున్నాయి.[30]

విందు సిద్ధమైయున్నప్పుడు, ఆహ్వానితులైన అతిథులను పిలవడానికి రాజు తన సేవకులను పంపాడు (3, 4 వచనాలు). "మతస్థులైన" యూదులు సహజంగాను, యూదామత నాయకులు ప్రత్యేకంగాను ఆహ్వానింపబడిన అతిథులను సూచిస్తున్నారు. పిలుపును కొందరు అతిథులు అలక్ష్యం చేశారు, మరికొందరైతే పిలువ వచ్చిన రాజు సేవకులను అవమానపరచారు, చంపారు కూడా (3, 5, 6 వచనాలు). దుష్టులైన కౌలుదారుల ఉపమానంలోవలె, యూద మత నాయకులు ప్రవక్తలైన దేవుని వర్తమానికులను యిక్కడ కూడా చేశారు.

"కాబట్టి రాజు కోపపడి తన దండ్లను పంపి, ఆ నరహంతకులను సంహరించి, వారి పట్టణము తగలబెట్టించెను" (7 వ.). క్రీ. శ. 70లో జరిగిన యెరూషలేము నాశనాన్ని ప్రభువు యిక్కడ ప్రవచించినట్టు వ్యాఖ్యాన కర్తలు సాధారణంగా ఏకీభవిస్తారు.[31] ఈ అంశం రెండు అధ్యాయాల తరువాత మత్తయి 24లో వివరించబడుతుంది. క్రీస్తు యెరూషలేమును "నా పట్టణం" అనిగాని, "మన పట్టణం" అని గాని కాకుండ "వారి పట్టణ"మని ప్రభువు సూచించిన దాన్ని గమనించు. దేశంగా, యూదులు ప్రభువైన యేసును నిరాకరించినప్పుడు (యోహాను 1:11), ఏర్పరచబడిన దేవుని ప్రజలుగా ఉండకుండ పోయారు (రోమా 2:28, 29; 10:12; గలతీ. 3:28; ప్రకటన 2:9; 3:9), మరియు యెరూషలేము "దేవుని పట్టణంగా" ఉండకుండ పోయింది.

అటు తరువాత రాజు తన కుమారుని పెండ్లి విందుకు ప్రతివానిని ఆహ్వానించడానికి తన సేవకులను పంపారు (మత్తయి 22:8, 9). "ఆ దాసులు రాజ మార్గములకు పోయి చెడ్డవారినేమి మంచివారినేమి తమకు కనబడిన వారినందరిని పోగుచేసిరి గనుక విందుకు వచ్చిన వారితో ఆ పెండ్లిశాల నిండెను" (10 వ.). "మంచివారినేమి చెడ్డవారినేమి" అనేవారిలో "సుంకరులును పాపులును" చేర్చబడ్డారు (మత్తయి 9:11). "వారు ఆయన మాటలు సంతోషంగా విన్నారు" (మార్కు 12:37). అందులో అన్యజనులు సయితం చేర్చబడియుండవచ్చు (మత్తయి 21:43). తనను నిరాకరించినందువలన యూదా మత నాయకులు నిరాకరింపబడినట్టున్నూ, తన్ను అంగీకరించిన "సామాన్య" జనులే అంగీకరింపబడనున్నట్టునూ ఆయన మరోసారి తేటపరచారు.

**సిద్ధపాటుపై పాఠం**

ఉపమానంలోని రెండవ భాగంలో, రాజు పెండ్లి విందు శాలలోనికి వచ్చినప్పుడు, పెండ్లి వస్త్రములేని ఒకడు అతని కంట పడ్డాడు (11 వ.). అతడు వానిని గద్దించి ఆ విందుశాలలోనుండి బలవంతముగా బయటికి పంపివేశాడు (12, 13 వచనాలు). కథలోని ఈ భాగానికి అనేకులు ఆశ్చర్యపడ్డారు. "మంచి బట్టలు లేనందుకు" ఒకనికి తీర్పుతీర్చడం న్యాయంకాదని కొందరు ఆక్షేపణ తెలియజేశారు. *The Hard Sayings of Jesus* అనే తన రచనలో మత్తయి 22:11–14ను F. F. Bruce చేర్చాడు.[32] పరిస్థితులన్నీ మనకు తెలియవు. కాని, సరిగా వస్త్రాలు ధరించకుండా వచ్చినవాడు సరిగా వస్త్రాలు ధరించుకొని వచ్చి ఉండవలసింది. తన వైఫల్యానికి తగిన జవాబు అతనికి దొరకలేదు; "అతడు మాటరాక ఉండిపోయెను"[33] అని Bruce వివరించాడు.

ఇందుకు ప్రభువు శ్రోతలకు నాడు నేడు పాఠమేమంటే, మన షరత్తులతోకాదు, ఆయన షరత్తులతోనే మనం దేవుని దీవెన పొందాలి. ప్రభువు యిలా ముగించుతున్నారు: "పిలువబడినవారు అనేకులు ఏర్పరచబడినవారు కొందరే" (14 వ.). విందుకు ఆహ్వానించబడడానికిని, విందును ఆరగించడానికిని చాలా వ్యత్యాసముంది. దేవుని చిత్తాన్ని జరిగించుతూ మనం విందుకు సిద్ధపడవలసియుంటుంది (హెబ్రీ. 5:9; 2 తిమోతి. 2:21లను చూడు).

## బాధ్యతలపై పాఠం
## (మత్తయి 22:15-22; మార్కు 12:13-17;
## లూకా 20:20-26)

మూడు ఉపమానాలు అధికారుల బండారాన్ని బయటపెట్టాయి; యింతకు ముందు ఎన్నడూ లేనంత తీవ్రంగా వారు ఆయనను నశింపజేయడానికి కంకణం కట్టుకున్నారు. ఆ దినపు సంఘర్షణలో మరొక మెట్టు నొద్దకు వెళ్లి, ఆయనను చిక్కించడానికి రూపించిన వరుస ప్రశ్నలతో ఆయన శత్రువులు ఆయనను వెంటాడిన సంగతిని చూద్దాం.

### ప్రశ్న

మొదటి ప్రశ్న పరిసయ్యులచే ప్రారంభించబడింది. "మాటలలో ఆయనను చిక్కుపరచవలెనని" పరిసయ్యులు ఆలోచన చేశారు (మత్తయి 22:15; మార్కు 12:13). లూకా ప్రకారం, "వారాయనను కనిపెట్టుచు, అధిపతి వశమునకును అధికారమునకును అప్పగించుటకై ఆయన మాటలయందు తప్పు పట్టవలెనని" యున్నారు (లూకా 20:20).[34]

వారి ప్లాన్‌లో భాగంగా, పరిసయ్యులు తమ "శిష్యులను ఆయన యొద్దకు పంపిరి" (మత్తయి 22:17బి). ఈ "శిష్యులు" "వారి విద్యార్థులలో[35] బహు శ్రద్ధగల" యువకులై యుండాలి.[36]

లేఖన భాగంలో తరువాత పదాలు వింతగా ఉన్నాయి: "హేరోదీయులతో కూడ" (మత్తయి 22:17బి), హేరోదుల ఏలుబడిని ప్రోత్సహించిన హేరోదీయులను పరిసయ్యులు ద్వేషించేవారు. ఎందుకంటే, హేరోదుల అధికారానికి మూలమైయున్న రోమీయులను పరోక్షంగా ప్రోత్సహించినందుకు.[37] ఏది యెలాగున్నా, పరిసయ్యులు యేసును యింకను అధికంగా ద్వేషించారు. క్రీస్తు మరణాన్ని తెచ్చే దేనితోనైనా సహకరించడానికి పరిసయ్యులు వెనుకాడడం లేదు.[38] పరిసయ్యులకును హేరోదీయులకును మధ్య సఖ్యత కుదరడానికి గల కారణం ఈ సందర్భంలో తరువాత స్పష్టమౌతాయి.

ఆ యువక బృందము క్రీస్తు వద్దకు వచ్చినప్పుడు,[39] ప్రభువువారి పొగడ్తలకు పడిపోతాడనే ఉద్దేశంతో వారు పొగడ నారంభించి యిలా అన్నారు: "బోధకుడా, నీవు సత్యవంతుడవైయుండి, దేవుని మార్గము సత్యముగా బోధించుచున్నావనియు, నీవు ఎవనిని లక్ష్యపెట్టవనియు, మోమాటము లేనివాడవనియు ఎరుగుదుము" (మత్తయి 22:16సి).

“నీకేమి తోచుచున్నది?” (మత్తయి 22:17ఎ) అని అడగడంలో క్రీస్తు గతంలో ఉపయోగించిన పదాలు ప్రతిధ్వనించాయి (మత్తయి 21:28ఎ). ఆయన బదులు చెప్ప బలవంత పెట్టబడేలా ప్రతిమాట తూచి ఉపయోగించారు.

వారు వల విసరడానికి సిద్ధంగా ఉన్నారు. “కైసరుకు పన్నిచ్చుట న్యాయమా?[40] కాదా” అని ఆయన నడిగారు (మత్తయి 22:17బి). తాము లోబడియున్నట్టు గుర్తించుతూ యూదులు రోముకు ఎక్కువ సొమ్ము పన్నుగా పంపవలసియుంటుంది. వారి మీద విధింపబడిన పరదేశపు పన్నులన్నిటిని,[41] యూదులు ద్వేషించేవారు. కాని “తల పన్ను” అని ఆంగ్లేయులనాటి “జుట్టు పన్ను” లాటి దీన్ని యూదులు చాలా వ్యతిరేకించేవారు. అంటే, ఒక ప్రత్యేక ప్రాంతంలో ఎందరు నివసిస్తున్నారో వారి సంఖ్యమీద ఈ పన్ను ఆధారపడియుంటుంది.[42] “14–65 సంవత్సరాల ప్రాయంలో ఉన్న ప్రతి వ్యక్తి ఒక దేనారం పన్నుగా కట్టవలసి యుంటుంది.”[43]

ముందుగా, సభలోని సభ్యులను ఆయన ఒక ప్రశ్న అడిగారు. దానిలో వారు సందిగ్ధంలో యిరుక్కున్నారు. పరిసయ్యులు అదే విధానాన్ని తిరిగి ఉపయోగించబూనారు. తలపన్ను విషయంలో క్రీస్తు ఎలా జవాబిచ్చినా చిక్కుకుంటారనేది వారి ఆలోచన. “అవును, పన్ను చెల్లించండి,” అని ఆయన బదులిస్తే, వారిని అణుస్తున్న రోమీయులను ఆయన బలపరచినట్లు ప్రజల ఎదుట ఆయనను దోషిగా చిత్రించవచ్చు. “వద్దు” అని ఆయన బదులిస్తే, పరిసయ్యులతో కూడివచ్చిన హేరోదీయులు ఆ సందేశాన్ని రోమా అధిపతి యొద్దకు నేరంగా తీసికొని వెళ్లవచ్చు.[44] ఒక బదులు ప్రజలతో మంచి అనిపించుకొంటుంది; రెండవ జవాబు పౌర అధికారులకు అపనమ్మకస్థుడుగా ఆయనను చిత్రించుతుంది.

**జవాబు**

వారు నన్నే ఈ ప్రశ్న అడిగియున్నట్టయితే, నేను అందులో మూసివేయబడి, సభ సభ్యులు ఆ రోజున బదులిచ్చినట్టు “నాకు తెలియదు” అనేవాడనే (మత్తయి 21:27 చూడు). ప్రభువైన యేసును భయ పెట్టడం తేలికకాదు. “యేసు వారి చెడుతనమెరిగి – వేషధారులారా, నన్నెందుకు శోధించుచున్నారు?” అని అడిగారు (మత్తయి 22:18).

ప్రదర్శనతో కూడిన ఒక పాఠాన్ని వినియోగించ ప్రభువు తీర్మానించుకున్నారు, “పన్ను రూక యొకటి నాకు చూపుడని” ఆ యువకులను ఆయన అడిగారు (మత్తయి 22:19ఎ). ఆయన ప్రత్యుత్తరానికి వారు ఆశ్చర్యపడి యుండవచ్చు. అయితే ఒక దేనారాన్ని ఆయన చేతికిచ్చారు[45] (మత్తయి 22:19బి).

ఆయన ఆ నాణెము పట్టుకుని లేక దానివైపు చూపి, “–ఈ రూపమును పై వ్రాతయు ఎవరివని వారినడుగగా” (మత్తయి 22:20). “వాడుకలోనున్న” రోమా నాణెములలో దేనారము బహు సహజమైనది.[46] ఆ నాణెముమీద “తిబెరయ కైసరు” మోరు (ముద్ర) వ్రాత కూడా ఉన్నాయి.

TICAESARDIVIAVGFAVGVSTVS

తిబెరయ కైసరు ఔగుస్తు, దైవమైయున్న ఔగుస్తు కుమారుడు అని దాని అర్థం *Ti(berius) Caesar, Divi Aug(usti) f(ilius) Augustus*, "అనేది దానిపై నుండే రాత"[47] అందుకు వారు– "కైసరువనిరి" (మత్తయి 22:21ఎ).

అప్పుడు, తరచుగా కోట్ చేయబడే క్రీస్తు ప్రభువు యొక్క సుప్రసిద్ధమైన మాటలు వచ్చాయి: "ఆలాగైతే, కైసరువి కైసరునకును; దేవునివి దేవునికిని చెల్లించుడని వారితో చెప్పెను" (మత్తయి 22:21బి). ఆ నాణెమును కైసరు జారీచేశాడు; అది అతనికి చెందింది.[48] చక్రవర్తికి చెందినదాన్ని అతనికి తిరిగి యివ్వడంలో తప్పులేదు. అయితే అదే సమయంలో "దేవునికే చెందిన సొత్తు–ఉదాహరణకు ఆరాధన పొందే హక్కు ఆయనది."[49] ప్రాథమిక సాంఘీక బాధ్యతలను చెల్లించడం[50] దేవునికి నమ్మకంగా ఉండడాన్ని వ్యతిరేకించదు. తన్ను ప్రశ్నించినవారు రెండు బాధ్యతలను నెరవేర్చవలసిన వారుగా సూచింపబడ్డారు.

"వారు ప్రజల యెదుట ఈ మాటలో తప్పుపట్టనేరక ఆయన ప్రత్యుత్తరమునకు ఆశ్చర్యపడి ఊరకుండిరి" (లూకా 20:26; మత్తయి 22:22ఎ). పరిసయ్యులు మర్యాదలేకుండ ప్రభువును మాట్లాడియుండవచ్చు. "ఆయన ప్రజ్ఞకును ప్రత్యుత్తరానికిని ఆయన శిష్యులు ఆశ్చర్యపడ్డారు." నోరుమూయించబడినవారై (లూకా 20:26సి), "వారు వెళ్లిపోయారు" (మత్తయి 22:22బి).

## ముగింపు

"ప్రశ్నల మహాదినము" అనే మన స్టడీ తరువాత పాఠంలో కొనసాగుతుంది. అయితే యిరవై నాలుగు గంటలు ముగిసే సమయానికి "ఆహా, ఏలాటి దినము!" అని యేసు అనేలా ఉందనడానికి చాలినంత కారణం నీవు చూచే ఉంటావు. "ఏలాటి దినము" అంటూ ఆయన శత్రువులు నిట్టూర్పు విడవడానికి కారణం కూడా యిదే. మంగళవారాన ప్రభువు తన శత్రువులను ప్రత్యేకించి పరిసయ్యుల శిష్యులను ఎలా హేన్డల్ చాశారో చదివినప్పుడెల్లా "ఆశ్చర్యంగానే" ఉంటుంది.

నీవు ఏలాటి దినాన్ని ఎదుర్కొంటున్నావో నాకు తెలియదు, అయితే "ఆహా, ఏలాటి దినము!" అని నీవు చెప్పాలని నిరీక్షిస్తున్నాను. దేవుడు మనకు తోడైయున్నాడని మనం గ్రహించినంత కాలం కీర్తన రచయితతో కలిసి మనం యిలా చెప్పగలిగి యుండాలి: "ఇది యెహోవా ఏర్పాటు చేసిన దినము దీనియందు మనము ఉత్సహించి సంతోషించెదము" (కీర్తన. 118:24).

## నోట్సు

ఈ పాఠంలో ముఖ్య అంశాలుగా: యేసు బోధించిన "అధికారం," "రాజీ," "లెక్క ఒప్పచెప్పుట," "ప్రశంసం," "జవాబు దారి" అను వాటిని గురించి ప్రసంగించవచ్చు.

ఈ పాఠంలోని ప్రతి భాగము ఎక్కువ ప్రసంగ అవకాశాలు కలిగియున్నాయి. "ఏ అధికారమును బట్టి?" సభవారి ప్రశ్న మీద మత సంబంధమైన అధికారాన్ని చర్చించవచ్చు. (Leroy Brownlow in *The Greatest Questions of the Ages*,[51] 31)

"పరలోకమునుండి కలిగినదా? మనుష్యులనుండి కలిగినదా?" అనే దాని మీద బైబిలు దైవప్రేరేపితమైనదని ప్రకటింపవచ్చు. ఇద్దరు కుమారుల మారుమనస్సు మీద ప్రసంగించ వచ్చు. "కైసరుది కైసరుకు దేవునిది దేవునికి" అనేదాని మీద ప్రసంగించవచ్చు.

---

సూచనలు

[1]ఈ పాఠమును తరగతులలో ఉపయోగించినయెడల, ఏలాటి దినాన్ని గడిపారో అనేదాన్ని గూర్చి తరగతుల్లో పాల్గొన్నవారిని చెప్పనివ్వండి. [2]క్రీస్తు పరిచర్యలో మరొక విరామము లేని దినమును గూర్చిన వివరాలు "క్రీస్తు జీవితం, 2" లోని "విరామము లేని దినము" అనే పాఠమును చూడు. [3]ఈ సంఘటనలో అనేకమైనవి ఉన్నాయి, కొందరు ఇవన్నీ కూడ ఒకే దినమున సంభవించాయని నమ్మరు. క్రీస్తును ("ఆయన ఎవని కుమారుడు?") గూర్చిన ప్రశ్ననుండి ఆయన యెరూషలేము నాశనము, తీర్పును గూర్చిన ఉపదేశములవరకు ఈ సంఘటనలు బుధువారం ఉదయమున జరిగాయి అంటారు. మన సంక్షిప్త వర్ణనలో వాటన్నిటిని మంగళవారమున జరిగినట్లు సూచించాం. అయితే ఈ విషయమంత ముఖ్యమైనది కాదు. [4]ఈ సంఘటనలన్నీ మంగళ వారంనాడే జరిగి ఉండవచ్చు (పైన సూచనను చూడండి). ప్రభువు జీవితంలో తదితర దినాలన్నింటి కంటె మంగళవారం నాటి బోధనలే అధికంగా రికార్డయ్యాయి. [5]ఈ పాఠంలోని అనేక బోధనలు ప్రభువు శత్రువులకు ఉద్దేశించినా అతడు తన చుట్టూ గుమి గూడిన జనులవలన విన్నాడు (లూకా 20:9, 16 చూడు). ఈ బోధనలో మన కందరికి కావలసిన పాఠాలన్నీ ఉన్నాయి కనుక దానిని జాగ్రత్త చేస్తాం. [6]అతడు బహుశా సొలొమోను ఆవరణ కాదగిన (యోహాను 10:23; అపొ. 3:11 చూడు) విగ్రహారాధకుల సభాస్థానంలో బోధిస్తూ ఉండవచ్చు. ("క్రీస్తు జీవితం, 1" లోని టెంపుల్ చిత్ర పటాన్ని చూడు). [7]"గాస్పల్" అన్న పదానికి "సువార్త" అన్న అర్థం ఉంది. ఈ సందర్భంలో ఉపదేశించిన సువార్త దగ్గరలో రాబోతున్న "రాజ్యమును" గురించినదై ఉండవచ్చు (మార్కు 1:15). [8]వారి ఉద్దేశంలో విజయోత్సాహముతో కూడిన ప్రవేశం "అలజడితో కూడిన ప్రదర్శన" అయి ఉంటుంది. ఆలయ శుద్ధీకరణ, విజయోత్సాహముతో కూడిన ప్రవేశాన్ని గురించి "కోల్పోయిన అవకాశాలు" అనే పాఠంను "క్రీస్తు జీవితం, 5"లో చూడు. [9]J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or a Harmony of the Four Gospels* (Cincinnati: Standard Publishing Co., 1914), 586. [10]యేసును గూర్చి యోహాను సాక్ష్యమునకు యోహాను 1:6, 7, 15, 36; 3:26–36; 10:40–42లను చూడు.

[11]ప్రభువు ఆ మంగళవారం అనేక ఉపమానాలను బోధించారు. ఈ ఉపమానాలు "The Third Great Group of Parables" అని కొన్ని సార్లు పేర్కొన బడతాయి. [12]సామాన్యంగా అనుకునేటట్లు "ఉపమానం" అనే పదాన్ని సువార్త వివరణల్లో అనేక విశేషణాలను సూచించడానికి సులభంగా ఉపయోగిస్తుంటారు. [13]కుమారుడు అనుసరించెను, కుమారుడు తిరస్కరించెను అన్న వరుసను కొన్ని లేఖనాలు తారుమారు చేసాయి. ఇది సందేశానికి ఏ మాత్రం భంగం కలిగించదు. [14]యోహాను విశ్వసించని వారిని ప్రభువు నిందించాడు (మత్తయి 21:32). యోహాను పై అధిక గౌరవంగల జనసమూహాన్ని కాక (మత్తయి 21:26) ఆ ప్రశ్న యోహానుని విశ్వసించని మతనాయకుల నుద్దేశించి ఉండవచ్చు. అక్కడ యోహాను ప్రభువును గురించి చెప్పిన దాన్ని పూర్తిగా అంగీకరించని ఇతరులు కూడా ఉన్నారు. కాబట్టి ఆ ప్రశ్నను సాధారణంగా అందరికీ చెందినదని చెప్పవచ్చు. [15]"మీకన్న ముందు" అన్నది యూదా నాయకులు రాజ్యమునందు పేర్కొన్న వారందరిని అప్రయతన్నంగా అనుసరిస్తారని చెప్పదు. వారెప్పుడైనా రాజ్యము ప్రవేశించారంటే సుంకరులుగానో లేక (మునుపటి) వేశ్యలు అన్న మూలాన అయి ఉండవచ్చు. వారు ప్రభువును నమ్మాలి, వారి పాపాలను గూర్చి పరివర్తనం చెందాలి. [16]వారు జనసమూహానికి కలత కలిగించడాన్ని తప్పించుకోడానికి యోహానును నమ్మలేదన్న విషయాన్ని బయట పెట్టడానికి అంగీకరించలేదు (మత్తయి 21:25, 26) కాని యోహానుపై వారికి విశ్వాసం లేదన్న విషయాన్ని ప్రభువు ప్రకటించచే ప్రకటించారు. [17]మారుమనస్సును గురించిన విషయాన్ని "రక్షణను గ్రహించుట" అనే పుస్తకములో చూడు. [18]యూదా మత నాయకులు యింకా ఉన్నారు (మత్తయి 21:45). [19]McGarvey and Pendleton, 591. [20]మత్తయి 21:33లో యేసు యెషయా 5:1, 2 నుండి కోట్ చేశారు.

[21]మత్తయి సువార్తలో, బానిసలలో ఒకనిని రాళ్లతో కొట్టారు (మత్తయి 21:35). [22]Walter W. Wessel and William L. Lane, notes on the Book of Mark, *The NIV Study Bible* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1985), 1518. [23]మా ప్రాంతంలో "తలలేని వాని ప్రశ్న" అని అంటారు. [24]"ఫలము" – దేవునికి "అంగీకారమైన" జీవితం (యోహాను 15:1–10; రోమా 7:4; గలతీ. 5:22, 23). [25]"అట్లు

కాకపోవును గాక" అనేది గ్రీకు పదానికి సరియైన తర్జుమా. KJVలోను RSVలోను "దేవుడు దూరము చేయును గాక" అని ఉంది. [26]ఈ ప్రవచనము ఆది సంఘానికి ప్రియమైన ప్రవచనంగా మారింది (అపొ. 4:11; రోమా 9:33; 1 పేతురు 2:7). కీర్తన 118:22పై వివరాలకు "కార్యగ్రంథం భాగం 1"ని చూడు. [27]Lewis Foster, notes on the Book of Luke, *The NIV Study Bible* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1985), 1579. [28]అక్కడ ఉన్నవారిలో కొందరు "గలిలయులు యేసు పక్షమున ఖడ్గం దూయడానికి సిద్ధపడియున్న భయంకరమైన ధైర్యశాలులని" McGarvey అంటాడు. (McGarvey and Pendleton, 595). [29]ఉపమానాలను గూర్చిన వివరణను "క్రీస్తు జీవితం, 4"లో చూడు. [30]వివరాలకు "రాజు యొద్దనుండి ఆహ్వానము!" అనే పాఠమును చూడు.

[31]ఇది నిజమని అనుకొని, ఈ ఉపమానంలో రాజు తన సైన్యాన్ని పంపించడం అనేది ఆశక్తికరమైనది, అయితే యెరూషలేమును నాశనము చేసినది రోమా సైన్యం. పాత నిబంధనలో భక్తిహీనుల బలమును (అష్షూరీయులను, బబులోనీయులు) తన ఉద్దేశమును నెరవేర్చుటకు దేవుడు ఉపయోగించెను. [32]F. F. Bruce, *The Hard Sayings of Jesus* (Downers Grove, Ill.: InterVarsity Press, 1983), 206-7. [33]Ibid., 207. [34]కడకు వారు చేసింది అదే. ఆ సమయంలో ఉన్న రోమా అధిపతి పొంతు పిలాతు. [35]A. T. Robertson, *A Harmony of the Gospels for Students of the Life of Christ* (New York: Harper & Row, 1950), 164. [36]H. I. Hester, *The Heart of the New Testament* (Liberty, Mo.: Quality Press, 1963), 193; McGarvey and Pendleton, 597. [37]హేరోదీయుల మీద క్లుప్త నోట్సు, "క్రీస్తు జీవితం, 1," చూడు. [38]మార్కు 3:6 మీద కామెంట్సుకు "క్రీస్తు జీవితం, 2" చూడు. [39]వారు పలికిన మాటలు సత్యమే అయినా వారి ఉద్దేశం ఆయన్ను ఉబ్బించాలని (మత్తయి 22:18 చూడు). [40]అసలు "సీజరు" అనేది జూలియస్‌ను సూచించేది, కాని కాలక్రమంలో అది రోమా చక్రవర్తులను సూచించే పదంగా మారిపోయింది.

[41]"యెరూషలేం నాశనం చేయడం కొంతవరకు పన్ను వసూలుకు సంబంధించిందంటారు" (Will Ed Warren, Class Syllabus, *The Life of Christ: The Synoptic Gospels*, Harding University, 1991, 91). పన్ను గురించిన పట్టికను "క్రీస్తు జీవితం, 5"ను చూడు. [42]"పన్ను ప్రజల సంఖ్యనుబట్టి" (*The Analytical Greek Lexicon* [London: Samuel Bagster & Sons Ltd., 1971], 230). [43]Warren, 91. [44]తరువాత పిలాతునొద్దకు ప్రభువును తోడుకొనివచ్చినప్పుడు, ఆయన "పన్ను చెల్లింపవద్దన్నట్టు నేరం మోపారు" (లూకా 23:2). [45]"దేనారములను ఆయనకు తెచ్చిరి" అనేది అక్కడ దొరకడం లేదనేదాన్ని వివరిస్తుంది. "నీ దగ్గర ఒక దేనారముందా?" "లేదు, నా దగ్గర లేదు" అనేది ప్రతివారు వెదుకుతుండుటను తెలుపుతుంది. [46]ముందుగా గమనించినట్టే దేనారం సామాన్యుని ఒక దినపు కూలి (మత్తయి 20:2, 9). [47]ఈ వర్తమానంలో ఎక్కువ భాగం McGarvey and Pendleton, 599 నుండి వచ్చింది. [48]నాణెములు ప్రభుత్వపు సొత్తయి ఉంటుంది. కరెన్సీ కూడా. [49]కైసరువి కైసరుకిస్తే, మనం దేవుని స్వరూపంలో (ఆది. 1:26, 27) చేయబడినందుకు ఆయనకు సమర్పించుకోవాలి. [50]రోమా. 13:1–7; 1 తిమోతి. 2:1, 2; తీతు 3:1, 2; 1 పేతురు 2:13–17 చూడు.

[51]Leroy Brownlow, *The Greatest Questions of the Ages* (Fort Worth, Tex.: Brownlow Publications, 1956).